# అసలేం జరిగింది?

వి.వి.ఎల్.సావిత్రి

**అసలేం జరిగింది?**
**ఏం జరిగిందీ? ఏమీ లేదు...**
**అబ్బ మళ్లీ మొదటికొచ్చావా సత్తిరాజు... రామాయణం అంతా విని రాముడికి సీత ఏవవుతుంది? అన్నట్లుంది నీ వ్యవహారం.. మూడ్రోజులనుంచి ఒక్కతీరుగా ఆ సెన్సేషన్ స్టోరీని నీకు వినిపించాను.**

షాటు, సీను, కెమెరా యాంగిల్, స్క్రిప్టుతో సహా అంతా విడమరచి నీకు కలర్‌స్కోప్‌లో సినిమా చూపించినా మళ్లీ అంతే అమాయకంగా మొకం పెట్టి మళ్లీ రెడ్డొచ్చి మొదలాడు అంటే ఎలా? తాగుతున్న విస్కీ గుక్కని అతికష్టం మీద మింగి ఎడం చేతిలోనున్న సిగరెట్‌ను ఒక్క దమ్ములాగి రింగురింగుల పొగలు వదిలాడు మురారి. అంతకన్నా నీరసంగా హుష్...అంటూ చిన్న నిట్టూర్పు విడిచాడు.

"సరే..సరే... నీ మాటమీద నమ్మకముంది. అయినా అడుగుతున్నా.. కథ చివర్లో పల్లెటూర్లో డాక్టరమ్మకి చివరాకరుకి ఎమవుతుంది?" మళ్లీ యధాప్రకారం బాణం సంధించాడు సత్తిరాజు.

"బావా... నువ్విలా కాదు వంద రకాలుగా ప్రశ్నించినా నానుంచి మిగతా స్టోరీ రాబట్టలేవు.. సినిమా ఫీల్డులో చెడతిరిగినోడ్ని. నన్నేబురిడీ కొట్టించి ముగింపు స్టోరీ లాగేద్దామనా? అమ్మో! ఆశ.." అంటూ నెత్తిమీద టోపీని సవరించుకుని మురారి కుర్చీలో వెనక్కి జారగిలబడ్డాడు.

"అదికాదు.. మురారి..నువు చిన్నప్పటినుంచి నాటకాలు, డ్రామాలు అంటూ తెగ తిరిగినవాడివి. నీ జీవనాధారాన్ని కూడా చివరకు కళారంగంలోనే చూసుకున్నవాడివి. వెనక నయాపైసా లేకపోయినా నీ తెలివితేటలతో ఈ బంజారాహిల్స్‌లో నీకంటూ ఒక నీడ, గూడు ఏర్పరచుకున్నవాడివి. నీమీద నీడైరకక్షన్ మీదా నాకు నమ్మకంవుంది. అందుకే నువు సినిమా డైరక్ట్ చేస్తానంటే నేనే ప్రొడ్యుసింగ్ సేద్దామని అనుకుంటున్నాను. నువు స్టోరీ మొత్తంగా నా చెవిన పడేయ్. నేనెవ్వరికీ ఎరుక చెయ్యను.. ఇదిగో మనం తాగుతున్న ఈ మందుమీదొట్టు.."

"ఇదిగో సత్తిరాజు బావా... నువ్వు ఎక్కడన్నా బావవి కానీ వంగతోట కాడ మాత్రం కాదు. గుర్తెట్టుకో అంటూ ఖాళీగ్లాసు టేబుల్‌పై ఉంచి కొత్త సిగరెట్ ముట్టించాడు మురారి. మురారి సత్తిరాజు చిన్నప్పటి నుంచి స్నేహితులు. ఒకే వూరిలో, ఒకే వీధిలో ఉంటూ ఒకే గవర్నమెంటు బడిలో చదువుకున్నారు. సత్తిరాజుకు చదువబ్బలేదు... పది తరాలు తిని కూర్చున్నా కరగని ఆస్తి ఉండటంతో చదువు అవసరమూ సత్తిరాజుకి కనపడలేదు.. ఉత్తరాలు చదవగలడు.. తెరమీద సినిమా టైటిలు, పేర్లు, ఇతర వివరాలను స్పీడుగా కదలకపోతే చదివేయగలడు. మనిషి జీవితమంతా అంకెలతోనే ఉందనేది సత్తిరాజు పాలసీ. ఒక కూడిక, ఒక తీసివేతలోనే సగటు మనిషి జీవితం ఉందంటాడు సత్తిరాజు. భూమాతను నమ్ము కుని పంట పండించుకుని దాన్నమ్ముకుని కోట్లకుపడగలెత్తాడు. అదేంటో.. సత్తిరాజుకు చదువబ్బకపోయినా పట్టిందల్లా బంగారమే.. తాతలనాడు మిగిలిన వందెకరాల పంటను రెండొందలెకరాలకు పెంచడంలో సత్తిరాజు పాత్ర గణనీయం. ఆవెంటే చేపల చెరువులు, రొయ్యల చెరువులూ పుట్టుకొచ్చాయ్.. ఇపుడిపుడే రాజకీయాల్లోకి రావాలని తన ప్రత్యర్థి జోగినాయుడిని దెబ్బతీయాలని మనసునిండా కసి నింపుకున్నాడు.. అందుకు వాణిజ్యపరంగా బాగా ఎదగాలని అపుడే తనకంటూ ఒక గుర్తింపు వస్తుందని నమ్మాడు సత్తిరాజు. అందుకే సినిమా రంగంలోకి ముందు అడుగెట్టి మలి అడుగుని రాజకీయాల్లో వేయడానికి రంగం సిద్ధం చేసుకుంటూ అందులో భాగంగానే మురారిని కలిశాడు. ఇద్దరికీ చిన్నప్పటినుంచి బావా..బావా... అని పిలుచుకునే చనువుంది. మందెక్కువైనపుడు ఒకరి నొకరు ఆత్మీయంగా తిట్టుకునే అలవాటూ ఉంది.



"అవునింతకీ ఆ డాక్టరమ్మ హీరోకి హీరొయిన్ అవుతుందా? చెల్లెలు వరసవుతుందా?" మళ్లీ యధాప్రకారం డౌటు వ్యక్తం చేశాడు.

"అదే మరి... అదే అసలు స్టోరీ.. కథలో ప్రధాన పాత్ర హీరోయిన్ అవుతుందా? లేక హీరోయిన్‌లా నటించాక ఒక ఊహించని ఫ్లాష్ బ్యాక్‌లో ఓ వర్షపు రాత్రి జరిగిన తప్పుకు బలైన తల్లికి పుట్టిన చెల్లెలవుతుందా అన్నదే సస్పెన్స్. ఆ డౌటు తీరాలంటే సినిమా చూడాల్సిందే.. జనం ఎగబడి చూస్తారు. చెల్లిప్రేమకు, ప్రియురాలి ప్రేమకు మధ్యనున్న సుత్తిమెత్తని తేడాని తెర మీద ఆవిష్కరించాలి. అది ప్రేక్షకుల మనసుల్లోకి దూసుకుపోవాలి..." భావావేశంతో మురారి చెప్తుంటే సత్తిరాజు దంగైపోయాడు.

అసలీ సినిమాని మేం తీస్తాం అంటే మేం తీస్తాం అని అనేకమంది ఔత్సాహిక నిర్మాతలు ముందుకొస్తున్నారు. కానీ తెలిసినోడివి, రాజకీయ అరంగేట్రం చేయాలని గుండెలనిండా కోరికున్నవాడివి నీకెందుకు చెప్పకూడదనే ఉద్దేశంతోనే నీకు చెప్పాను.. చెప్పటం ఆపి సత్తిరాజు వంక చూశాడు మురారి.

సత్తిరాజుకి చిరాగ్గా ఉంది. ఆ కథ పూర్తిగా చెప్పేస్తే ఆ సినిమా తీయడానికి తానే ముందుకొద్దామని ఊహ. మురారి మూడొంతుల స్టోరీ చెప్పేశాడు. చివరాఖరి ముగింపు మాత్రం చెప్పలేదు. అసలు కిటుకు, స్టోరీ ఆయువుపట్టు అక్కడే వుంది మరి. మురారిని బురిడీ కొట్టించి ఆ కాస్తా కక్కిద్దామంటే సీసాలు లేస్తున్నాయి తప్ప ఒక్క ముక్క కూడా కక్కడం లేదు.

"మురారి. నేను సీరియస్‌గా అడుగుతున్నా.. నువు ముగింపు చెప్పేస్తే వచ్చేనెలలోనే షూటింగ్ మొదలు.. 50 లక్షలకి చెక్కు నీ మొహాన కొడతా... ఆలోచించుకో" ఆఖరి అస్త్రంగా ప్రయోగించాడు.

"సారీరా.. బావా ఇప్పటికే ముప్పాతిక స్టోరీ నీకెరుక చేసేసాను. ఇక పై మిగిలిన సస్పెన్స్‌ను మాత్రం చెప్పేది లేదు. నీకు చెప్పిన స్టోరీలో సగం మాత్రమే విన్న మూడు పార్టీలు సినిమా లాభనష్టాలతో సంబంధం లేకుండా తీయడానికి ముందుకొచ్చాయి. తియ్యక తియ్యక సినిమా తీస్తూ బయటి బానర్లపై ఎందుకులే ఈ నీకు మనసునిండా సినిమా తీయాలన్న ఉత్సాహం, చేతినిండా డబ్బు ఉన్నవాడికి కనుక నిన్నడిగాను... పైగా ఈ రోజుల్లో సినిమా తీయడమంటే మాటలా? సినిమా తీయడం ఒక ఎత్తు..దానికి సెన్సార్‌నుంచి క్లియరెన్సు సర్టిఫికెట్ తెప్పించుకోవడం మరో ఎత్తు... బోల్డు తిరగాలి.. చేయాలి..." నిక్కచ్చిగా చెప్పాడు మురారి.

"మొత్తంగా ఎంతవుద్దీ?" అడిగాడు సత్తిరాజు.

"ఆ ఎంతవుద్దీ అంటే 70.80 లక్షలయితే ఒక లో బడ్జెట్ మూవీ అవుతుంది"

ఆ.. అంటూ కళ్లు తేలేశాడు సత్తిరాజు

"ఏంటా కొశ్చెన్ మార్క్ ఫేసేంటి? నీలాటి వాడే ఆ నూకా గోపరాజు.. పల్లెటూళ్లో వుండీవాడు... పొలంగట్లంట దున్నుకుంటా? సుడితిరిగింది. 200 ఎకరాలు కరిగించేశాడు పిక్చర్ తీశాడు...కోట్లలో తేలాడు.

"ఏటి లాసా?"

"మరదే చికాకు తెప్పించీడం అంటే.. లాభాలు. కోట్ల మీద లాభం ఒచ్చింది. అవన్నీ చూసినోడ్ని కాబట్టే నిన్ను సిన్మాదియ్యి బావా అంతో, ఇంతో స్థితిపరుడివి కదా. సినిమా రంగంలో కాలుపెట్టి మన శ్రీకాకుళం ఆముదాలవలస తడాఖా చూపించమని నేను చెప్పేది. నీకు చీమకుట్టినట్టైనా లేదు.." చిరాకుపడ్డాడు మురారి.

"చీమేం ఖర్మ.. పామే బుస్సున కర్సినట్టైంది .. ఇందులో పార్టనర్ షిప్ గట్రా ఒద్దు. మొత్తం పిక్చర్ ఖర్చులు నావే.. నువ్వే నాసినిమాకి డైరక్టర్‌వి సరేనా" మందు నిషాలో కమిటైపోయాడు సత్తిరాజు..

"సర్స రే... ఆండాళ్లమ్మ.. ప్రొడక్షన్స్.. సత్తిరాజు తొలిసారిగా సమర్పించు అసలేం జరిగింది? టట్టడాం!" తనదైన శైలిలో చదివి వినిపించాడు మురారి అసిస్టెంటు గోపాలం.

అపుడే మన బానర్‌కి ఎంత కళొచ్చింది బావా? గున్న ఏనుగులాంటి నీ అండే మమ్మల్ని ముందుకి నడిపిస్తుంది. రేపే షూటింగ్ మొదలు ఆవేశంగా ప్రకటించాడు మురారి.

అద్సరే! హీరోహీరోయిన్లను ఖరారు చేస్తే సినిమా టైటిల్సు...శుభం కార్డు, ముందు రాయించీగల్ను... మీరు వివరాలు చెప్తే....నా పనయిపోతుంది. హడావిడిపడ్డాడు గోపాలం.

"అద్గదిగో... నీకదే తొందర. గబగబా ఏదో చేసేసి

"డైరక్టర్‌నయిపోదామని అడ్డదార్లంట షార్టుకట్ వ్యవహారం వెలగబెట్టబాకు" అసిస్టెంటుకి వార్నింగ్ ఇచ్చాడు మురారి.

"సరే.. ఇంతకీ హీరోయిన్, హీరో, ఇతర పాత్రలు పాటలు, సంభాషణలు, గట్రాగట్రా డిసైడ్ చేశారా మరి!" ప్రశ్నించాడు సత్తిరాజు.

"అన్నీ రెడీ! రేపు స్క్రీన్ టెస్టు.. కొంత అనుభవం ఉన్నవాళ్లనే పట్టుకొస్తున్నాం.అంటే సినిమాలకి కొత్త గానీ రేడియోలోనూ. స్టేజి నాటకాలు గట్రాగట్రా చేసిన అనుభవం వున్న వాళ్లే.. హీరోకయితే రెండు మూడు గవర్నమెంటు యాడ్లలో చేసిన అనుభవం ఉంది మరి" అని మొత్తానికి సత్తిరాజును బురిడీ కొట్టించి డైరక్షన్ చేయాలని తన హృదయ సామ్రాజ్యంలో వెలసిన చిరు కోరికకు నీరుపోసి చిగురింపచేశాడు మురారి.

** **** *** ***

ఉదయం పదింటికల్లా మురారి ఆఫీస్ స్క్రీన్ టెస్టులు, షూటింగ్ హడావిడితో కళకళలాడింది. సత్తిరాజుని పక్కకి దీస్కెళ్లి చెప్తున్నాడు మురారి.

"బావా కొత్త హీరో యిన్లయితే చాలా అడిగేస్తారు. హీరో హీరోయిన్లకిచ్చే మొత్తంతో చులాగ్గా సినిమా తీసేయొచ్చు. కాబట్టి అగ్రశేణి నటుల జోలికెళ్లొద్దు. అలాగని మరీ కొత్త మొకాలయితే జనం ఇబ్బంది పడతారు. అందుకే కాస్త కొత్త, పాత కాకుండా మధ్యే మార్గంగా కొందరినట్టుకొచ్చాం. హీరోకి గవర్నమెంటు యాడ్లో చేసిన అనుభవం ఉంది. ఏకరువు పెట్టి చిన్న పాజ్ ఇచ్చాడు మురారి. ఇంటర్వ్యూ గదిలో బెల్ మోగగానే మొదటగా యువ హీరో ప్రవేశించాడు. ఇతదేనా హీరో అడిగాడు సత్తిరాజు

"ఆ... ఇతనే."

"నీ అనుభవం?"

"ప్రభుత్వం వారి ఎయిడ్స్, టిబి మలేరియా యాడ్లలో నటించాను... కాదు జీవించాను." గర్వంగా చెప్పాడు హీరో..

"గవర్మెంటు యాడ్లకయితే సరిపోతాడుగానీ ఈ నీర్సప్పీనుగ హీరో ఏంటి మురారి? కనీసం హీరోయిన్ని డ్యూయెట్లలో చంకనేసుకోగలడంటావా?" మురారి చెవిలో సందేహం వ్యక్తం చేశాడు సత్తిరాజు

"బలేవారే! ఎక్కడికి తగ్గట్టుగా అక్కడ నటించడం నా స్పెషాలిటీ.. మీరేం సందేహించనక్కరలేదు. వర్ధమాన నటుడ్ని.. డబ్బింగ్‌లో అపార అనుభవం ఉంది. ఎందరో అగ్రశేణి నటులకు డబ్బింగ్ చెప్పిన ఘనత నాది.. ఈ ఒక్కసారికీ అవకాశమివ్వండి నా తడాఖా చూపిస్తా...." అభ్యర్థించాడు హీరో.

"అసలు నేను సౌండ్ వచ్చేలా బయటికి ఏం మాట్లాడలేదు. మావోడి చెవిలో ఏదో గొణిగాను.. నీకెలా వినిపించింది?" ఆశ్చర్యంగా అడిగాడు సత్తిరాజు.

"మరదే డబ్బింగ్ ఆర్టిస్టు స్పెషాలిటీ.. అక్కడ మీ పెదాలు కదిలాయో లేదో ఇక్కడ మీరేమన్నారో చెప్పేయగలను. లిప్ మూమెంట్ మాకు బాగా తెలుస్తుంది కదండీ?" వినయంగా జవాబిచ్చాడు హీరో. సర్సరే బయట వెయిట్ చెయ్యి! అంటూ యువనటుడిని బయటకు పంపాడు.

ఆ తర్వాత హీరోయిన్ సెలక్షను.. మురారీ మరీ ఇంత లావాటి అమ్మాయి హీరోపక్కన తల్లిలా ఉండటుందేమో సందేహం వ్యక్తం చేశాడు సత్తిరాజు.

ఆ లావు పెద్ద విషయం కాదులే రాజు... సన్నటివాళ్లని లావుకింద,ఆ లావువాళ్లని సన్నం కిందా చూపించే కెమెరాలొచ్చేశాయి.అదంతా సినిమా షాట్ టేకింగ్‌లో టెక్నిక్. లావు పెద్ద విషయం కాదులే కొట్టిపారేశాడు మురారి. గవర్నమెంటు యాడ్లో చేసిన వాళ్లంటే చాలా అనుభవస్తులన్నమాట. నటనలో అనుభవం వుంది కాబట్టి సెల్యులాయిడ్ ఎక్కువగా వేస్ట్ అవదు. సింగిల్ షాట్ ఓకే అయిపోతుంది ధీమాగా చెప్పాడు మురారి. మురారి కూడా మంచి డబ్బింగ్ ఆర్టిస్టే. సినీమాయా ప్రపంచంలోకి మురారి ప్రవేశం అలాగే జరిగింది. అక్కడినుంచే అంచెలంచెలుగా ఎదుగుతూ ఈరోజు అగ్రశేణి నటులంతా సెల్‌ఫోన్ కాల్ దూరంలో ఉండేలా రిలేషన్సు పెంచుకున్నాడు. మురారి మాటతీరులో ఏముందో ఏమోకానీ ఎదుటి వ్యక్తిని ఇట్టే కన్విన్స్ చేసేయగలడు. దానికితోడు మంచి మాడ్యులేషన్, వేవ్‌లెంగ్త్ కలిగిన గొంతు, ఆకట్టుకునే హావభావ విన్యాసాలు, మాటతీరు కచ్చితంగా ఎదుటిమనిషిని ఇట్టే ముగ్గులోకి దింపేస్తాయి. అందుకే మన సత్తిరాజు కూడా ఉన్నపళంగా మురారి బుట్టలో పడిపోయాడు.

"అద్సరే! మరి మన సినిమాలో ఫైట్లుండవా?" ఎంతో తెలివైన ప్రశ్న వేశాననుకున్నాడు సత్తిరాజు.

"బలేవాడివే సినిమా అన్నాక అందులో కథ ఉన్నా లేకపోయినా ఓ రెండు ఫైట్లుండాలి, ఓ రెండు వానపాటలుండాలి, ఓరెండు అర్ధనగ్న నృత్యాలు అన్నీ కలగలిపి హోల్‌సేల్‌గా 'అసలేం జరిగింది!' అన్నమాట" క్లుప్తంగా వివరించాడు మురారి.

"సరే అయితే షూటింగ్ ఎపుడు? ఎలా?" ఇక ఆగటం సత్తిరాజు వల్ల కావడం లేదు.

ఆ లావు పెద్ద విషయం కాదులే రాజు... సన్నటి వాళ్లని లావుకింద,ఆ లావువాళ్లని సన్నం కిందా చూపించే కెమెరాలొచ్చేశాయి.అదంతా సినిమా షాట్ టేకింగ్‌లో టెక్నిక్.

"ఆ .. ఆగాగు..సినిమా టేకింగ్ అంత ఈజీ యవ్వారం కాదు.. దీనికో సీను, బిల్డప్ క్రియేట్ చేయాలి" అని బెల్‌కొట్టి అసిస్టెంటు గోపాలాన్ని కేకేశాడు మురారి.

"రాస్కో.. ఆండాళ్లమ్మ బానర్‌పై.. ఆ.. చెల్లెలి పేరేంటన్నావు.. భాగ్యలక్ష్మి కదూ" అడిగాడు సత్తిరాజుని.

"ఆ ఆవును మా యావిడ పేరు భాగ్యలక్ష్మే..." చెప్పాడు సత్తిరాజు

"ఆ భాగ్యలక్ష్మి క్రియేషన్స్ ఐతా సత్తిరాజు సమర్పించు 'అసలేం జరిగింది?' అనే తెలుగు సినిమాను ప్రముఖ తమిళ సినిమా (......) ఆధారంగా తెలుగులో నిర్మించుటకు ఒరిజినల్ హక్కులు మేం కలిగి వున్నాం. ఎవరైనా ఈ సినిమాను కాపీ కొట్టినా, అక్రమంగా నిర్మించినా మేం తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు' ఇట్లు భాగ్యలక్ష్మి క్రియేషన్స్" అంటూ డిక్టేషన్ పూర్తి చేశాడు మురారి.

అదిరిపడ్డాడు సత్తిరాజు... "అదేంటి? బావా.. ఈ సినిమా కాపీదనీ, తమిళంలోదాన్ని తెలుగులో తీస్తున్నామని నాకెందుకు చెప్పలేదు?"

"తమిళ వెర్షనా.... నామొహమా?"

"అదేంటి?"

"అదేం లేదు.. అదంతా ఉత్తుత్తి బిల్డప్ సీను. ప్రచారం ఇప్పటినుంచే ఈ రేంజ్‌లో మొదలెట్టాలి. చూడు రేపటికల్లా ఎన్ని ఫోన్లొస్తాయో!" అంటూ కళ్లెగరేశాడు మురారి.

సత్తిరాజు ఆశ్చర్యంతో తెరచిన నోరు మూత పడకుండానే మరో ప్రకటన డిక్టేట్ చేశాడు మురారి.

త్వరలో విడుదల కానున్న భాగ్యలక్ష్మి క్రియేషన్స్ 'అసలేం జరిగింది?' సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా ఉభయ గోదావరి జిల్లాల పంపిణీ హక్కులు మేమే పొందియున్నాం. అక్రమంగా ఎవరైనా ప్రదర్శించినా, వీడియో పైరసీకి పాల్పడినా మేం తీసుకొను సివిల్, మరియుక్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు ఇట్లు భానూదయా క్రియేషన్స్ అంటూ డిక్టేట్ చేసి సత్తిరాజు ముఖంలో రియాక్షన్ కోసం చూశాడు మురారి.

"ఇలా చేయకపోతే మన సినిమాకి పబ్లిసిటీ రాదు... ఇంకా తీయని సినిమాకి ఎంత పబ్లిసిటీ పుట్టిస్తున్నానో చూసావా?" కళ్లెగరేశాడు మురారి.

మురారి తెలివితేటలతో ఆశ్చర్యపోయిన సత్తిరాజు మరేం మాట్లాడకుండానే తన తెల్ల లాల్చీలోంచి పెళపెళలాడే 50 లక్షల చెక్కు ని మురారికి ఇచ్చేశాడు.

ఓ శుభముహూర్తాన తమ ఊరి ఎమ్మెల్యే, తమ ప్రాంతం ఎంపీలను ఆహ్వానించి 'అసలేం జరిగింది?' చిత్రం ముహూర్తపు షాట్‌ను చిత్రీకరించారు. పదిపదిహేను రోజుల విరామం తర్వాత స్పాట్ లొకేషన్ అంటూ సత్తిరాజు ఊరికి మురారి షూటింగ్ బృందం మొత్తం విచ్చేసింది. ఏపుగా పెరిగిన ఆవ పంటని చూసి బావా...ఈ ఆవ పంట బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక డ్యూయెట్ తీస్తే అదిరిపోతుంది అని ఐడియా ఇచ్చాడు.తన పంట చేలు, పొలాలు.. ఇళ్లు, కొబ్బరి తోటలు, రొయ్యల చెరువులను సినిమాల్లో చూపిస్తే తన పరపతి మరింత పెరుగుతుందని, తన రాజకీయ అరంగేట్రానికి అదో తురుపుముక్కగా ఉపయోగపడుతుందని సత్తిరాజు కన్విన్స్ అయ్యాడు. హీరో, హీరోయిన్లు కొత్తవాళ్లు కావడంతో డ్యుయెట్ లో స్టెప్స్ ప్రాక్టీస్ కోసం ఏపుగా ఎదిగిన ఆవ పంటను, ఇతర పంటలను తొక్కి తగలేశారు. పైగా షూటింగ్ కోసం కొంత ప్రాంతం చదును చేయాల్సి ఉందని ఎర్రెర్రగా ఎదిగిన మిరప పంటని నున్నగా నేల బారుగా చెక్కించేశాడు మురారి. సత్తిరాజు గుండెల్లో


# వచ్చేవారమే ప్రారంభం!



జీవనయానం, వేదం-జీవననాదం రచనల ద్వారా పాఠకులకు జ్ఞానామృతాన్ని అందించిన దాశరథి రంగాచార్య కలం నుంచి వెలువడిన సరికొత్త నవల

## 'అమృతం గమయ'

# నాలుగు ముఖాల రుద్రాక్ష

నాలుగు ముఖాల రుద్రాక్ష అని పిలిచే ఈ రుద్రాక్ష చతుర్ముఖుడైన బ్రహ్మ స్వరూపంగా పిలువబడుతుంది. దీని సమస్త ప్రభావాలు, దివ్యశక్తులలో బ్రహ్మ శక్తి వుంది. వైద్యశాస్త్రంలో కూడా ఈ చతుర్ముఖ రుద్రాక్షకు అనేక ప్రయోజనాలు, ఉపయోగాలు వున్నాయి. ఇది అఖండ బ్రహ్మ స్వరూపానికి ప్రతీకగా నిలుస్తుంది. దీనిని ధరిస్తే సరస్వతీ కృపకలుగుతుందని, చతుర్ముఖుని సృష్టికార్యం బౌద్ధికతతో ప్రభావితమైన ఈ రుద్రాక్ష నిశ్చితంగా విద్యను, జ్ఞానాన్ని, లాభాన్ని ఆర్జించేట్లు చేస్తుంది. బ్రహ్మజ్ఞానం గురించి తెలుసుకోగలుగుతారని చెబుతారు. ఎ రైనా బుద్ధి మాంద్యంగల విద్యార్థులు చతుర్ముఖ రుద్రాక్షను ధరిస్తే తొందరలో మామూలు స్థితికి చేరడానికి ఇది ఉపయోగపడుతుంది. దీన్ని ధరిస్తే వ్యవహారిక జగత్తులో ధనాన్ని, సౌఖ్యాన్ని కూడా కలుగచేస్తుంది. నరహత్య పాపాన్ని పోగొడుతుంది.

"చతుర్ముఖః స్వయం బ్రహ్మ నరహత్యాం వ్యపోహతి" అని పైవిధంగా అర్థం తెలువుతోంది. ఈరకంగా బ్రహ్మ వైశిష్ట్య ముగల ఈ చతుర్ముఖ రుద్రాక్షలు మన దేశంలో హిమాలయాల్లోను, దేశేతర ప్రాంతాలైన మలేషియా, ఇండోనేషియాల్లో ఎక్కువగాను లభ్యమవుతున్నాయి. దీనిని ఈ కింద చెప్పినవిధంగా ధరించవలసివుంటుంది.

నాలుగు ముఖాలు కలిగిన రుద్రాక్షలను మూడింటిని ఎర్రని రంగుగల దారంతో కట్టి తర్వాత ఆ మూడింటిని పచ్చిపాలతోను ఆ తర్వాత శుద్ధమైన గంగాజలంతోను కడిగి శుభ్రంచేసి సోమవారంనాడు "ఓం హ్రీం నమః" అని మంత్రపూర్వకంగా ధరించవలసి వుంటుంది. ఈరకంగా ధరిస్తే సమస్త పనులు శుభంగా అవలీలగా జరుగుతాయి.

- డాక్టర్ ఆమంచి బాలసుధాకరశాస్త్రి


**SRI MAHARISHI RUDRAKSHA & NAVARATHNA EMPORIUM**

No. : 13 Gayathri Towers,
Opp. Old Busstand,
Near Kesineni Tours & Travels
VIJAYAWADA-2
Phones : 0866-570199, 663335

BRANCH OFFICE :
6-3-354/10, Hindinagar,
Punjagutta, HYDERABAD.
Phone : 040-6636686, 6636696





రాయిపడింది. ఇలా ఒక్కో పంటా నాశనం చేసేస్తూ ఇదేం షూటింగ్ మురారి? కంగారుపడ్డాడు సత్తిరాజు. అదేంటి బావా... డ్యూయెట్ చిత్రీకరణకోసం ఇక్కడ రెయిలింగ్స్ వేస్తాం. అంటే రైలు పట్టాల మాదిరన్న మాట. అక్కడ కెమెరా ముందుకు వెను కకు మూవ్ అవ్వాల్సి ఉంటుంది. పైగా హీరో హీరోయిన్ల చుట్టూ కెమెరా తిరుగుతూ కొన్ని క్లోజప్ షాట్‌లు తీయాల్సి ఉంటుంది మరి. ఇంకా ఇది నీ తోట కాబట్టి సరిపోయింది. లేకపోతే వేరేవాళ్ల స్థలంలో ఇలాంటి పనులు చేస్తే అందుకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. నీది కాబట్టి ఆ ఖర్చులూ కలిసొచ్చాయి అని సర్దిచెప్పాడు మురారి.

బావా హీరోకి, విలన్లకి మధ్య ఒక భయంకరమైన స్టంట్ షాట్ చేయాలి. దానికి చాలా బహిరంగ ప్రదేశం కావాలి ఎక్కడయితే బావుంటుందో నువ్వే సూచించు అనడంతో చేసేదేం లేక దున్ని నారుకి సిద్ధంగా ఉంచిన 60 ఎకరాల భూమిని మురారి షూటింగ్ బృందానికి దారాదత్తం చేసాడు సత్తిరాజు. పైగా రెండున్నర నెలలపాటూ మురారి షూటింగ్ బృందానికి భోజన వసతి సదుపాయాలతో పాటు అన్నీ సత్తిరాజే చూసుకున్నాడు.


**అదేంటి బావా... డ్యూయెట్ చిత్రీకరణ కోసం ఇక్కడ రెయిలింగ్స్ వేస్తాం. అంటే రైలు పట్టాల మాదిరన్న మాట. అక్కడ కెమెరా ముందుకు వెనుకకు మూవ్ అవ్వాల్సి ఉంటుంది. పైగా హీరో హీరోయిన్ల చుట్టూ కెమెరా తిరుగుతూ కొన్ని క్లోజప్ షాట్‌లు తీయాల్సి ఉంటుంది మరి. ఇంకా ఇది నీ తోట కాబట్టి సరిపోయింది. లేకపోతే వేరేవాళ్ల స్థలంలో ఇలాంటి పనులు చేస్తే అందుకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది.**


చిత్రంలో తండ్రీ, కొడుకుల మధ్య పెళ్లి గురించి జరిగే సంఘర్షణను చిత్రీకరించాలంటూ సత్తిరాజు ఇంటిలోనే షూటింగ్ పెట్టాడు మురారి. రియాలిటీ పేరుతో సత్తిరాజు గత ఏడాదే కొన్న సరికొత్త బ్రాండ్ పెద్ద కలర్ టివిని హీరోచేత పగల గొట్టించాడు. సత్తిరాజుకి బిపి పెరిగిపోయింది.

"అదేంటి మురారి.ఏదో పాత టివిని పెట్టి దాన్ని ఎత్తిపారేసినా అర్థం ఉంది కానీ రోజు చూసే కలర్ టివిని ఎవరైనా వగలగొట్టుకుంటారా?" కోపంగా ప్రశ్నించాడు.



అదే... ఆ రియాల్టీ కొనమే.. చక్కగా రంగుల బొమ్మలు చూపి స్తున్న టివిని అథాట్టున ఎత్తిపడేస్తే జనాలు ఈ ప్రొడ్యూసర్ ఎంత గొప్పవాడో కదా అంటారు..పైపెచ్చు సీన్‌ని ఇన్వాల్వ్ అయి చూసే ప్రేక్షకుడైతే బంగారంలాంటి టివి బద్దలయిందే అని యమబాధ పడిపోతారు.. బావా నువ్విపుడు ఎన్ని ప్రశ్నించినా, ఏమన్నా నేను జవాబివ్వను. రేపు మన సస్పెన్స్ థ్రిల్లర్ రిలీజ్ అయి జనాల్లో కిక్కు ఎక్కించాక ఉంది చూ్డూ... అపుడు నువ్వే నాచుట్టూ తిరుగుతావు ధీమాగా అన్నాడు మురారి. మొత్తానికి అసలేం జరిగింది షూటింగ్ పూర్తయ్యే నాటికి సత్తిరాజుకి మురారి చెప్పిన మొత్తంకన్నా మరింకొంచెం అదనపు ఖర్చు అయికూర్చుంది. మురారి అసమాన మేధస్సుతో, క్రియేటివిటీతో రూపుదిద్దుకున్న ఆండాళమ్మ బానర్‌పై భాగ్యలక్ష్మి ప్రొడక్షన్స్ 'అసలేం జరిగింది' పూర్తి సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం పడుతూ లేస్తూ సెన్సార్ ఆఫీస్ దాకా చేరుకుంది.

మరుసటిరోజు పొద్దున్నే మురారి సత్తిరాజుకి ఫోన్ చేశాడు.

బావా... విషయం అర్జెంట్.. ఒక లకారం పుచ్చుకుని ఇక్కడున్నట్లు రావాలి.. ఇంకేం చెప్పను. రేపీపాటికి నువు నా ఆఫీస్‌లో కనపడాలి అంటూ ఫోన్ పెట్టేశాడు మురారి.

ఎపుడెపుడు రిలీజ్ అవుతుందా అన్న తన సినిమా రిలీజు సంగతి చెప్పలేదు సరికదా మళ్లీ ఒక లక్ష రూపాయలు పట్టుకుని హైదరాబాద్ రమ్మనడంతో చేసేదేం లేక సొమ్ముతో పాటు విశాఖాఎక్స్‌ప్రెస్ ఎక్కి హైదరాబాద్ బంజారాహిల్స్‌లో తేలాడు సత్తిరాజు..

"మురారి సినిమా ఎపుడు రిలీజ్ అవుతుంది? ఎందుకు లక్షతెమ్మన్నావ్" సీరియస్‌గా ప్రశ్నించాడు.

మరి నీ సినిమా సెన్సార్ ఆఫీస్ గుమ్మం దగ్గర ఆగిపోయింది. అక్కడ నుంచి బయట పడాలంటే మళ్లీ చేతులు తడపాలి కదా? అన్నాడు మురారి.

ఇప్పటికే తడిసిమోపెడు ఖర్చు పెట్టావు. నా పంటలు, పొలాలు, చెరువులు, చేపలు అన్నీ కరిగిపోయాయి. ఇంకా సొమ్ము తెమ్మంటే ఎక్కడనుంచి తేవాలి? తీక్షణంగా ప్రశ్నించాడు సత్తిరాజు.

"నీదగ్గరున్న ఇబ్బందికరమైన వ్యవహారం నీ తెలివితక్కువతనమే బావా.. చేసేదంతా చేస్తావు.. పెట్టే ఖర్చంతా పెడతావు.. చివర్లో ఏదో ఒక మాటంటావ్... ఓపిక ఉండాలి. దేనికైనా... నీ సినిమా ఒప్పుకుని నేనెన్ని 'వేషాలు' పోగొట్టుకున్నానో.. ఎన్ని డబ్బింగ్ అవ కాశాలు పోగొట్టుకున్నానో.. నా విలువైన సమయాన్ని వెచ్చించి నీ పరపతి పెంచడం కోసం కష్టపడితే నామీదే నీ విసుగంతా.. దెప్పిపొడిచాడు మురారి. నాకు ఏసి లేకపోతే నిద్రపట్టదు. మినిమం రోజూ ఫైవ్ స్టార్ హోటల్ తిండి లేందే ముద్ద దిగదు.. ఈ సిటీలో ప్రతీ సెకను నాకు లక్షలు తెచ్చి పెట్టే విలువైన సమయం. ఇవన్నీ వదులుకుని ఎందుకూ కొరగాని ఆ పల్లెటూళ్లో రెండు నెలలు కేవలం నీ సినిమా కోసమే వచ్చి కూర్చుంటే ఇలా మాట్లాడతావా? నాకసలు వారానికొక సారి పార్లర్‌కి వెళ్లకపోతే కుదరదు. ఆ పల్లెటూళ్లో ఏదీ లేక చివరకి నా గ్లామరంతా దెబ్బతింది చూడు.. అన్నాడు మురారి.సెన్సార్ ఆఫీసంటే ఊరికే మీ ఊరి మున్సి పాలిటీ అనుకున్నావా..ఇలా వెళ్లి అలా పర్మిషన్ తెచ్చుకోడానికి ... ఎంత ఖర్చవుతుందో ఎవర్నన్నా అడుగు" అనడంతో సత్తిరాజు ఏమీ మాట్లాడలేకపోయాడు .

"మరి సెన్సార్ వాళ్లకోసం అంటూ రెండు, మూడు పూర్తి నిడివి కలిగిన అర్ధనగ్న నృత్యాలు చిత్రీకరించావుగా అవి చాలవా వాళ్లకి లంచంగా?"

"సర్సరే... అది బలిగోరే వాళ్ల కత్తెర్లకి ఆత్మశాంతి కలిగించడానికి.మిగతాది మామూలే..." అంటూ ఆ లక్షా పుచ్చుకుని సెన్సార్ ఆఫీస్‌కంటూ బయలుదేరాడు మురారి.

నెల్లాళ్లు గడిచిపోయినా మురారి నుంచి కబురూ కాకరకాయా లేకపోవడంతో మళ్లీ వాళ్ల ఆఫీస్‌కి వచ్చాడు సత్తిరాజు.. అక్కడ ఆఫీస్ ఉంది కానీ అందులో మురారి లేడు. బాస్ లేరండి. కొత్త సినిమా షూటింగ్‌కి లొకేషన్ స్టడీ చేయడానికి స్విట్జర్లాండ్ వెళ్లారు అని సమాధానమిచ్చింది పిఎ.

నీరసపడిన సత్తిరాజుకి లాడెన్ అమెరికా టవర్లని కొట్టినంత దెబ్బ నడినెత్తిన తగిలినట్టయింది. మురారి వచ్చేదెపుడు? ఆచిత్రం విడుదలయ్యేదెపుడు? జనం ఆచిత్రం చూసి తనని ప్రొడ్యూసర్‌గా గుర్తించేదెపుడు? తను రాజకీయ అరంగేట్రం చేసి ప్రత్యర్థి జోగినాయుడిని దెబ్బతీసేదెపుడు? మనసులో ప్రశ్నించుకుంటూ బేగంపేట విమానాశ్రయంలో జాలి చూపులు చూస్తున్నాడు సత్తిరాజు.. అవును.. ఇంతకీ అసలేం జరిగిందీ? ●